కేటీఆర్ పర్యటన వాయిదా

మెట్‌పల్లి, ఫిబ్రవరి 5: భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ నెల 7న కోరుట్ల నియోజకవర్గ పర్యటన వాయిదా పడింది. శాసనసభ ఎన్నికల్లో గెలుపొందిన డా. కల్వకుంట్ల సంజయ్ విజయోత్సవంతో పాటు వచ్చే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపేందుకు గాను నియోజకవర్గం స్థాయి పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సభను తలపెట్టారు. ఈ నెల 8 నుంచి అసెంబ్లీ సమావేశాలు ఉన్నందున 7న కోరుట్లలో జరగాల్సిన కేటీఆర్ సభను వాయిదా వేసినట్లు స్థానిక ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319429-All

CHANGE OF NAME
I, DAMARAPALLI MOGILI S/o DANEPALLI RAJAMALLU, R/o: Plot No: 344, Indiramma P.K. Ramaiah colony, NTPC, Ramagundam mandal, Peddapalli dist. TS, have changed my name as DANEPALLI MOGILI S/o. DANEPALLI RAJAMALLU for all purpose.

CHANGE OF NAME
★ Suthari Sampath Kumar, S/o. Mallaiah, H.No. 1-65, Thangallapally Vill & mdl, Rajanna Sircilla Dist. my Name was changed as SUTHARI SAMPATH KUMAR REDDY.
NTK-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

హుండీ లెక్కింపు

పెగడపల్లి, ఫిబ్రవరి 5: పెగడపల్లి రాజరాజేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.1.15 లక్షలు వచ్చినట్లు ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు గంగరెడ్డి, పోచయ్య పేర్కొన్నారు. నాలుగు నెలలకు సంబంధించి సోమవారం హుండీ లెక్కింపు చేపట్టినట్లు తెలిపారు. ఇక్కడ ఆలయ కమిటీ సభ్యులు నర్సింహారెడ్డి, పార్థసారథి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

రూ.1.45 కోట్ల ఉపాధి నిధులు

పెగడపల్లి, ఫిబ్రవరి 5: మండలంలోని వివిధ గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ రూ.1.45 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు కాంగ్రెస్ మండలా ధ్యక్షుడు రాములుగౌడ్ పేర్కొన్నారు. మండలంలోని 23 గ్రామపంచాయతీల్లో సీసీరోడ్లు, మురుగు కాలువ నిర్మాణ పనులు చేపట్టేందుకు ఈ నిధులు మంజూరైనట్లు తెలిపారు.

కొండగట్టులో డిజిటల్ సర్వే

మల్యాల, ఫిబ్రవరి 5 : కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం భూములు అన్యాక్రాంతం, ఆక్రమణకు గురికాకుండా ఉండేందుకే డిజిటల్ సర్వే నిర్వహిస్తున్నట్లు జగిత్యాల డివిజన్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే విఠల్‌రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో వెంకటేశం ఆలయ ప్రాంగణంలోని 380 సర్వేనంబర్‌లోని భూమిని డిజిటల్ శాటిలైట్ సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని విన్నవించడంతో సోమవారం సర్వేచేసి హద్దులను నిర్ణయించామన్నారు. ఆలయ భూములు కొంత ఆక్రమించినట్లు గుర్తించామని, 15 రోజుల్లో క్షేత్రస్థాయిలో పంచనామా నిర్వహించి నోటీసులను అందజేస్తామని చెప్పారు. ఇక్కడ మండల సర్వేయర్ మధుకర్, కొండగట్టు ఆలయ పర్యవేక్షకుడు శ్రీనివాసశర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌రెడ్డి ఉన్నారు.

ఏఈవో బాధ్యతల స్వీకరణ

మల్యాల, ఫిబ్రవరి 5 : కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానంలో ఆలయ నూతన ఏఈవోగా వైరాగ్యం అంజయ్య సోమవారం విధుల్లో చేరారు. అంజయ్య కొమురవెల్లి శ్రీ మల్లికార్జున దేవస్థానం నుంచి బదిలీపై రాగా, కొండగట్టు ఆలయ ఈవో టంకశాల వెంకటేశం అందుబాటులో లేకపోవడంతో ఫోన్‌లో సమాచారం చేరవేసి కార్యాలయ పర్యవేక్షకుడు శ్రీనివాసశర్మకు బదిలీ ఉత్తర్వులను అందజేసి బాధ్యతలను స్వీకరించారు.

అదనపు తరగతి గది ప్రారంభం

కథలాపూర్, ఫిబ్రవరి 5 : బొమ్మెన ప్రాథమిక పాఠశాలలో దాతల సహకారంతో నిర్మించిన అదనపు తరగతిగదిని సోమవారం హెచ్ఎం రవి ప్రారంభించారు. దాతలు రూ. 1 లక్ష ఆర్థికసాయం అందించారన్నారు. మాజీ ప్రజాప్రతినిధులు తిరుపతిరెడ్డి, సుధాకర్, మహేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


జగిత్యాల : మాట్లాడుతున్న జీవన్ రెడ్డి

మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల, ఫిబ్రవరి 5 : మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్‌లో మెప్మా రిసోర్స్ పర్సన్లు ఏర్పాటు చేసిన సమావేశానికి జీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా తమ సమస్యలు పరిష్కరించాలని ఆర్‌పీలు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడారు. ఆర్‌పీలకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను విడుదల య్యేలా చూడడంతో పాటు, ఏప్రిల్ తర్వాత రూ.10 వేల గౌరవ వేతనం అందేలా చూస్తామన్నారు. వీవోఏలకు సైతం రూ.10 వేతనం అందేలా కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీల్లో భాగంగా మార్చి నుంచి రూ.500కే సిలిండర్ అందిస్తామన్నారు. 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జగిత్యాలలో ఉన్న మెప్మా బిల్డింగ్‌ను తిరిగి మెప్మాకే అప్పగించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో ఆర్పీల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సునీత, మున్సిపల్ మాజీ చైర్మన్ నాగ భూషణం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, మాజీ కౌన్సిలర్ అనిత పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరిస్తా

జిల్లా కేంద్రంలోని ఉప్పరిపేట్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం యాదవ సంఘం లో సంఘ పెద్ద మనుషులను కలిసి మాట్లాడారు. వారి వినతి మేరకు యాదవ సంఘ భవనం ముందు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.5 లక్షలు, హనుమాన్ దేవాలయానికి రూ.5 లక్షలు , ఉప్పరిపేట్ నుంచి దగ్గులమ్మ గుడి వరకు మెటల్ రోడ్ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. చింతకుంట చెరువు మత్తడి నుంచి గంజి నాలా వరకు శాశ్వత డ్రైనేజీ నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఎమ్మెల్సీ ప్రత్యేక పూజలు..

రాయికల్, ఫిబ్రవరి 5 : అయోధ్య రామాలయంలో ఎమ్మెల్సీ పూజలు చేశారు. రామాలయం ముందు సీసీరోడ్డు నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేశారు. రాజనగర్‌లో కోతకు గురైన రోడ్డు, కల్వర్టును పరిశీలించి పనులను పూర్తి చేయాల్సిందిగా పీఆర్ అధికారులను ఆదేశించారు.

సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

మెట్‌పల్లి:మెట్‌పల్లిలో సీఎం రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మెట్‌పల్లి, ఫిబ్రవరి 5: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ మెట్‌పల్లి పాత బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. చావు నోట్లో తలపెట్టి నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షను సాకారం చేసిన ఉద్యమనేత, తెలంగాణ జాతిపిత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి అనుచితంగా మాట్లాడడం సరికాదన్నారు. రేవంత్‌రెడ్డికి రాబోయే రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఇక్కడ బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు, నాయకులు సంజీవ్, పురుషోత్తం, రాజన్న, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్, అర్జున్, మహేశ్, నరేందర్, శివ, బాబు ఉన్నారు.

ప్రజలు అసహ్యించుకుంటున్నారు

కోరుట్ల, ఫిబ్రవరి 5: సీఎం రేవంత్‌రెడ్డి భాషను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని బీఆర్ఎస్ ఎన్నారై సెల్ బహ్రెయిన్ అధ్యక్షుడు రాధారపు సతీశ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై వ్యక్తి గత దూషణలు చేయడం రేవంత్‌రెడ్డి మానుకోవాలని హితవు పలికారు.

ఫైరింగ్ ప్రాక్టీస్

జగిత్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 5 : జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందికి నిర్వహిస్తున్న ఫైరింగ్ ప్రాక్టీస్ శిక్షణను ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ సోమవారం సందర్శించి ఫైరింగ్ ప్రాక్టీస్ చేశారు. ఫైరింగ్‌లో ప్రతిభ చూపిన అధికారులు, సిబ్బందిని అభినందించారు. ఇక్కడ అడిషనల్ ఎస్పీలు ప్రభాకరరావు, భీమ్‌రావు, డీఎస్పీలు వెంకట స్వామి, రవీంద్రారెడ్డి, రవీంద్రకుమర్, రంగారెడ్డి, ఎస్‌బీ, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్లు నాగేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు, ఆర్ఐలు జానీమియా, వేణు పాల్గొన్నారు.

భారీ వాహనాలకు రేడియ స్టిక్కర్లు

మల్యాల, ఫిబ్రవరి 5 : రోడ్డు భద్రతా మాసోత్సవంలో భాగంగా నూకపల్లి గ్రామశివారులో కరీంనగర్-జగిత్యాల ప్రధాన రహదారిపై భారీ వాహనాలకు ఎస్ఐ తీగల అశోక్ ఎరుపు రంగు రేడియ స్టిక్కర్లను అతికించారు.

పత్తి కొనుగోళ్ల నిలిపివేత

వెల్గటూర్, ఫిబ్రవరి 5 : ఎండపల్లి మండలం కొత్తపేటలోని శాతవాహన జిన్నింగ్ మిల్లులో సీసీఐ ద్వారా ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని బుధ, గురువారాలు నిలిపి వేస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేశ్, కార్యదర్శి హరికృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పత్తి నిల్వలు పేరుకు పోయి, మిషనరీ రిపేర్‌కు రావడంతో రెండు రోజులు రైతులు పత్తి తీసుకు రావద్దని సూచించారు.

నర్సన్న సన్నిధిలో భక్తుల రద్దీ

ధర్మపురి, ఫిబ్రవరి 5: ధర్మపురి క్షేత్రంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొన్నది. ప్రధాన దేవాలయమైన లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో స్వామివారికి పట్టెనామాలు, కోరమీ సాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

ప్రజావాణికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి

కలెక్టర్ యాస్మిన్ బాషా

జగిత్యాల, ఫిబ్రవరి 5 : జిల్లా అధికారులు ప్రజావాణికి తప్పని సరిగా హాజరు కావాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి పలు అర్జీలను స్వీకరించి మాట్లాడారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి ద్వితీయశ్రేణి అధికారులు, సిబ్బంది మాత్రమే హాజరవుతున్నట్లు తెలిపారు. భూ, వ్యక్తిగత సమస్యలు, గృహలక్ష్మి, డబుల్ బెడ్రూం ఇండ్లు, పింఛన్లు తదితర అంశాలపై 46 దరఖాస్తులు వచ్చాయన్నారు. జిల్లాలో మామిడి, పసుపు, నువ్వుల పంటల సాగు ఎక్కువగా ఉన్నందున ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారుచేయాలని వ్యవసాయ, ఉద్యాన వన, పరిశ్రమల శాఖల అధికారులను ఆదేశించారు. బ్రాండెడ్ మామిడి ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. సమ్మక్క సారలమ్మ జాతరకు జిల్లా నుంచి ప్రత్యేక బస్సులను నడిపించాలని ఆర్టీసి అధికారులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో ఉన్న వైన్స్ షాపును తొలగించాలని స్థానిక మహిళలు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో రాజేశ్వర్, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నరేశ్, కలెక్టరేట్ పరిపాలన అధికారి హన్మంతరావు పాల్గొన్నారు.

ఇసుక వేలం @ 3.17 లక్షలు

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి 5: మండలంలోని రామలచ్చక్కపేట వరదకాలువ సమీపంలో నిలువ ఉన్న ఇసుక డంపులకు రెవెన్యూ అధికారులు సోమవారం బహిరంగ వేలం నిర్వహించారు. 282 ట్రాక్టర్ ట్రిప్పులకు జగ్గసాగర్‌కు చెందిన లక్క చిన్నయ్య రూ. 3.17 లక్షలకు దక్కించుకున్నట్లు ఆర్ఐ ఉమేశ్ తెలిపారు.

పశువైద్య శిబిరం

మేడిపల్లి, ఫిబ్రవరి 5 : ఎన్ఎస్ఎస్‌లో భాగంగా తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం, పశువైద్య కళాశాల కోరుట్ల, పశుసంవర్ధక శాఖ జగిత్యాల సహకారంతో కట్లకుంట, పోరుమల్ల, వల్లంపల్లి లో సోమవారం పశువైద్య శిబిరాలు నిర్వహించారు. 231 పశువులకు గర్భ నిర్ధారణ పరీక్షలు, 21 శస్త్ర చికిత్సలు నిర్వహించారు. కళాశాల అసోసియేట్ డీన్ ఆచార్య మాధవరావు, మండల పశువైద్యాధికారులు వెన్నెల, తిరుపతిగౌడ్, పశుసంవర్ధక శాఖ డాక్టర్లు, పశువైద్యశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు అంబిక, పరుశురాములు, సురేశ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

ఎకీన్‌పూర్‌లో విద్యార్థులకు డిక్షనరీలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

కోరుట్ల రూరల్,ఫిబ్రవరి 5 : చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. సోమవారం ఎకీన్‌పూర్‌లో జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు డిక్షనరీలను పంపిణీ చేసి ఆటోమెటిక్ బెల్‌ను ప్రారంభించి మాట్లాడారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఉచిత పుస్తకాలు మధ్యాహ్న భోజనాన్ని వినియోగించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, పట్టణాధ్యక్షులు రాజేశ్, అనిల్, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, హెచ్ఎం రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి సహకరిస్తా

కోరుట్ల, ఫిబ్రవరి 5: పురాతనమైన మహాదేవస్వామి ఆలయ అభివృద్ధికి సహరిస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని మహాదేవస్వామి ఆలయ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయ కమిటీ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన నరేశ్, గౌరవాధ్యక్షుడు గంగాధర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పెద్ద రాజం, రాజం, రవీందర్, కోశాధికారి శేఖర్, సహాయ కార్యదర్శులు శేఖర్, నరేశ్, బాబు, గట్ల నరేశ్, శ్రీను, ప్రచార కార్యదర్శి శ్రీధర్, కార్యవర్గ సభ్యులు, గౌరవ సలహాదారులను ఎమ్మెల్యే అభినందించారు. ఇక్కడ బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అనిల్, ప్రధాన కార్యదర్శి మనోహర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు లింగయ్య, నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా దుబ్బ మల్లన్న స్వామి జాతర

మల్లాపూర్, ఫిబ్రవరి 5: ఓబులాపూర్‌లో దుబ్బ మల్లన్నస్వామి జాతర సోమవారం వైభవంగా జరిగింది. కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ రవి, వైస్ ఎంపీపీ నగేశ్, నాయకులు , భక్తులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం : ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

మెట్‌పల్లి, ఫిబ్రవరి 5:మెట్‌పల్లి పట్టణం ఎన్ఎస్ఎఫ్ రోడ్డులో గల అన్నపూర్ణ ఆటో ఆయిల్ స్టోర్‌లో అగ్నిప్రమాదం జరిగింది. సోమవారం తెల్లవారు జామున స్టోర్ నుంచి బయటకు మంటలు అంటుకుని పొగ బయటకు రావడంతో స్థానికులు గుర్తించి అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. ఫైరింజన్‌తో అగ్నిమాపక సిబ్బంది మంటలను చల్లార్చారు. షార్ట్ సర్క్యూట్ వల్లే అగ్నిప్రమాదం సంభవించినట్లుగా నిర్ధారించారు. ఈ ప్రమాదంలో స్టోర్‌లో నిలువ ఉన్న రూ. 25 లక్షలు విలువ చేసే ఆయిల్, గ్రీస్ డబ్బాలు, స్పేర్‌పార్ట్స్ కాలిపోయాయినట్లు బాధితుడు వెలగందుల లక్ష్మీనర్సయ్య వాపోయారు. కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ ఘటనా స్థలాన్ని పరిశీలించి, ప్రమాదానికి గల కారణాలు, నష్టం వివరాలను బాధితుడిని అడిగి తెలుసుకున్నారు

జాబ్ మేళాకు స్పందన

మెట్‌పల్లి,ఫిబ్రవరి5:పట్టణంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో సోమవారం టైమ్స్ ప్రో ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు 200 మంది నిరుద్యోగ యువత హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ రవి తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వివిధ కంపెనీల ప్రతినిధులు, టైమ్స్ ప్రో సంస్థ ప్రతినిధి వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 5 : విద్యుత్ లైన్లకు దగ్గరగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్నందున 11కేవీ వడ్డెరకాలనీ, మోతే రూరల్ లైన్లలో విద్యుత్ సరఫరాలో మంగళవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పాడుతుందని విద్యుత్ అధికారి దొంతి శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.

జాతర టెండర్లు వాయిదా

సారంగాపూర్, ఫిబ్రవరి 5: బీర్‌పూర్ మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈ నెల 19 నుంచి మార్చి 2 వరకు బ్రహ్మోత్సవాలు జరుగనుండడంతో ఎండోమెంట్ అధికారులు గుట్టపైన దుకాణాలను ఏర్పాటు చేసుకునేందుకు సోమవారం జాతర టెండర్లను నిర్వహించారు. గత సంవత్సరం కన్నా తక్కువ పాడడంతో టెండర్లు వాయిదా వేస్తున్నట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు. ఇక్కడ ఎంపీపీ రమేశ్, జడ్పీటీసీ పాత పద్మ-రమేశ్, జిల్లా కేడీసీసీబీ డైరెక్టర్ రాంచందర్‌రావు, ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాస్ ఉన్నారు.

జాతీయ కబడ్డీ పురస్కారం

గొల్లపల్లి, ఫిబ్రవరి 5: శంకర్రపుపేటకు చెందిన సుద్దాల స్వరూపామహేశ్ హన్మకొండలోని టీఎన్జీవో భవనంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో జాతీయ కబడ్డీ పురస్కారాన్ని అందుకున్నారు. యువ చైతన్య వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ వారు వివేకానంద, నేతాజీ జయంతి ఉత్సవాల సందర్భంగా కబడ్డీలో ప్రతిభ చూపిన వారిని ఈ అవార్డుకు ఎంపిక చేశారు.

జాతీయ పురస్కారం అందజేత

రాయికల్, ఫిబ్రవరి 5 : మైతాపూర్‌కు చెందిన శ్రీనివాస్ సహృదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి యువ చైతన్య యూత్ వెల్ఫేర్ సొసైటీ జాతీయ పురస్కారా నికి ఎంపిక చేసింది. వివేకానంద, సుభాష్ చంద్రబోస్ జయంత్యుత్సవాలను పురస్కరించుకొని శ్రీనివాస్‌కు హనుమకొండలో ఈ పురస్కారాన్ని అందజేశారు.

రజతోత్సవ వేడుకలు

కోరుట్ల, ఫిబ్రవరి 5: పట్టణంలోని గౌతమ్ ఉన్నత పాఠశాల రజతోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు చేసిన నృత్యాలు అలరించాయి. పాఠశాల వ్యవస్థాపకుడు గఫార్, జాయింట్ కార్యదర్శి అఫ్రోజ్, ప్రిన్సిపాళ్లు గోపి, క్రిస్టీనా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడాకారిణికి సన్మానం

రాయికల్, ఫిబ్రవరి 5 : రాయికల్‌కు చెందిన వేముల శాన్వి ఇటీవల అండర్-14 నేషనల్ కబడ్డీ జట్టులో తెలంగాణ నుంచి ఆడింది. దీంతో శాన్విని ఎస్ఐ అజయ్ సోమవారం సన్మానించి అభినందించారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వెంకన్న

జగిత్యాల, ఫిబ్రవరి 5 : తెలంగాణ రాష్ట్ర బీడీ టేకదార్ల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జగిత్యాలకు చెందిన తీగల వెంకన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలో సోమవారం రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్ర గౌరవాధ్యక్షుడు రూప్‌సింగ్, అధ్యక్షుడు నారాయణ, ఉపాధ్యక్షుడు అయిలారెడ్డి, జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, టేకేదార్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తా

- **ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్**

గొల్లపల్లి, ఫిబ్రవరి 5: ధర్మపురి ప్రజల సాగు, తాగు నీటి కోసం సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం గొల్లపల్లి, వెనుగుమట్ల, బొంకూర్, అబ్బాపూర్, శ్రీరాములపల్లి గ్రామాల్లో రూ. కోటీ 50 లక్షల సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం గొల్లపల్లి ఆర్యవైశ్య సంఘ భవనంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య శ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచుతూ అధికారం చేపట్టిన 48 గంటల్లో అమలు చేసిందని గుర్తు చేశారు. మరో రెండు గ్యారెంటీలు గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500కు సిలిండర్ అమలుకు క్యాబినెట్ అమోదం తెలిపిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు, సర్పంచ్ నిషాంత్‌రెడ్డి, సర్పంచులు పద్మ, సత్యనారాయణగౌడ్, గంగాధర్, తిరుపతి రెడ్డి, ఎంపీటీసీ ధనవ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే ఉన్నతమైన విద్యాబోధన

కోరుట్ల, ఫిబ్రవరి 5: ప్రభుత్వ కళాశాలల్లో నిష్ణాతులైన అధ్యాపకుల పర్యవేక్షణలో విద్యార్థులకు ఉన్నతమైన విద్యాబోధన జరుగుతుందని జిల్లా ఇంటర్మీడియెట్ నోడల్ అధికారి నారాయణ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నోడల్ అధికారి పరీక్షల ప్యాడ్స్ అందజేసి మాట్లాడారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేశ్, అధ్యాపకులు, హైస్కూల్ హెచ్ఎం పాల్గొన్నారు.

అంతర్జాతీయ కరాటే పోటీలో మెట్‌పల్లి విద్యార్థుల ప్రతిభ

మారుతీనగర్, ఫిబ్రవరి 5 : అంతర్జాతీయ కరాటే చాంపియన్‌షిప్-2024 పోటీలు విశాఖపట్నంలో ఈ నెల 2 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించగా వివిధ దేశాల నుంచి కరాటే విద్యార్థులు పాల్గొన్నారు. తెలంగాణ తరపున మెట్‌పల్లి నుంచి అండర్-14 విభాగంలో కౌశిక్ కాంస్యం, అండర్-10 విభాగంలో వినీష వెండి పతకం సాధించగా ప్రశంసాపత్రాలతో సత్కరించినట్లు జిల్లా చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ అవినాశ్, ఇన్‌స్ట్రక్టర్ శివాని సోమవారం తెలిపారు.

గ్రాండ్ ఛాంపియన్ షిప్ కైవసం..

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 5 : కరీంనగర్ జిల్లాలో ఈ నెల 3, 4 వ తేదీల్లో నిర్వహించినటు ఇండో నేపాల్ చాంపియన్ షిప్‌లో జగిత్యాలకు చెందిన పవన